క్లుప్తంగా

విద్యార్థులకు అట్టల పంపిణీ

గిద్దలూరు రూరల్: మండలంలోని క్రిష్ణంశెట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి మంచి బహుమతి అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ ప్రెసిడెంట్ ఆరవీటి చంద్రశేఖర్, యూత్ ప్రెసిడెంట్ సూరే నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు

ముండ్లమూరు: మండలంలోని పెద ఉల్లగల్లు గ్రామానికి చెందిన వివాహిత గద్దె భవాని అదృశ్యంపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సంపత్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గద్దె పేతురు భార్య భవాని గురవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి పడుకుంది. రాత్రి 11 గంటల సమయంలో లేచి చూడగా ఆమె కనిపించలేదు. భర్త ఆమె పుట్టింటికి సమాచారం ఇచ్చాడు. చీమకుర్తి మండలం గాడిపర్తివారిపాలెం గ్రామానికి చెందిన జ్యోతి మహాలక్ష్మమ్మ కుమార్తె భవానికి పెద ఉల్లగల్లు గ్రామానికి చెందిన పేతురుతో ఆరేళ్ల క్రితం వావాహమైంది. వారికి ఇద్దరు పిల్లలు. సమచారం తెలసుకున్న భవాని తల్లి శనివారం స్థానిక పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రసీదు తప్పని సరిగా తీసుకోవాలి

దొనకొండ: ఎరువుల దుకాణంలో రైతులు కొనుగోలు చేసిన క్రిమి సంహారిక మందులకు సంబంధించిన రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక చిన్ని కృష్ణ ట్రేడర్స్ దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, స్టాక్, పే బిల్లులు తనిఖీ చేశారు. దుఖాణం నిర్వాహకునికి పలు సూచనలు చేశారు. రైతులకు తప్పకుండా రసీదు ఇవ్వాలని ఏఓ ఆదేశించారు.

గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన

దర్శి: స్థానిక గురుకుల పాఠశాలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సచివాలయాల మహిళా పోలీస్‌లు సరస్వతి, మాధవి, అనితలు విద్యార్థులకు దిశ చట్టం, బ్యాడ్ టచ్, హోమో సెక్స్, ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగుతూ స్నేహభావం కలిగి ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ రూత్ రమోలా, ఏఎన్ఎం జీవీ రమణ, ఆశా కార్యకర్త సుశీల పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల ఆందోళన


హైవేపై బైఠాయించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కంభం: ఎమ్మార్పీఎస్ జెండాను తొలగించారంటూ ఆగ్రహించిన ఆ సంఘ నాయకులు శుక్రవారం సాయంత్రం కందులాపురం కూడలిలో అనంతపురం–అమరావతి హైవేపై ధర్నాకు దిగారు. సుమారు గంటన్నర పాటు వాహనాలు నిలిచిపోయాయి. వివరాలు.. స్థానిక కందులాపురం కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వెనుక ఉన్న ఎమ్మార్పీఎస్ జెండాను తొలగించాలని ఇటీవల పంచాయతీ అధికారులు చెప్పారు. ఈ నేపథ్యంలో అధికారులు, ఎమ్మార్పీఎస్ నాయకుల మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగుతూ విషయం కోర్టు వరకు వెళ్లింది. శుక్రవారం మధ్యాహ్నం పంచాయతీ అధికారులు అంబేడ్కర్ విగ్రహం వెనుక ఉన్న జెండా తొలగించారు. ఆగ్రహించిన నాయకులు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి షాలెంరాజు ఆధ్వర్యంలో తొలగించిన జెండాను హైవేపై అడ్డంగా పెట్టి బైఠాయించారు. విషయం తెలుసుకున్న సీఐ ఎం.రాజేష్, ఎస్‌ఐ నాగమల్లేశ్వరరావులు సంఘటన స్థలానికి చేరుకొని సర్ది చెప్పినా ఆందోళనకారులు శాంతించలేదు. గంటన్నరకుపైగా బస్సులు, లారీలు, ఇతర వాహనాలు నిలిచిపోయాయి. షాలెంరాజు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జెండా ఉండటం నేరమా.. అని ప్రశ్నించారు. కార్యదర్శి వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రకృతి వ్యవసాయం భేష్

కురిచేడు: రైతుల ప్రగతికి ప్రకృతి వ్యవసాయం మేలు. ఇంతకాలం రసాయన వ్యవసాయం చేసి అప్పులపాలవుతున్న రైతులకు ప్రకృతి వ్యవసాయంలో లాభాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి. రసాయనాల వ్యవసాయంతో భూమిలోని పోషకాలు నశించి నిస్సారమవుతూ పంటలు పండక, పెట్టుబడులు కూడా తిరిగిరాక నష్టపోతున్నారు. అంతేకాకుండా రసాయనాలు పిచికారీ చేసి అనేక శారీరక రుగ్మతలకు గురువుతున్న రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారు. మండలంలో ప్రకృతి వ్యవసాయం పద్ధతుల ద్వారా 60 ఎకరాల్లో మిరప, 150 ఎకరాల్లో వరి, 200 ఎకరాల్లో పత్తి, 200 ఎకరాల్లో కంది, 200 ఎకరాల్లో ఇతర పంటలు సుమారు 700 మంది రైతులు సాగు చేస్తున్నారు. మిరప పంటకు రసాయన వ్యవసాయం చేస్తే ఎకరానికి


ప్రకృతి వ్యవసాయంతో పండిస్తున్న మిరప

సుమారు రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. కానీ ప్రకృతి వ్యవసాయం ద్వారా ఎకరానికి రూ.50 వేల నుంచి రూ.లక్ష లోపు అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా శారీరక రుగ్మతలు కూడా రావడం లేదని, ఆరోగ్యంగా పనులు చేసుకోగలుగుతున్నామని తెలిపారు. రసాయన సాగు కన్నా దిగుబడి బాగా వస్తోందని, తెగుళ్లు కూడా స్వల్ప పిచికారీలు ప్రకృతి వ్యవసాయ అధికారుల ద్వారా తెలుసుకుని తయారు చేసుకుని వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. పంట కూడా బాగా ఏపుగా పెరిగి నాణ్యతగల పంట చేతికొస్తుందని రైతులు చెబుతున్నారు. పులిసిన మజ్జిగ, పేడ, గోమూత్రం, ఇంగువ ద్రావణం, పంచగవ్య వంటివి ఇంటి వద్దే తక్కువ ఖర్చుతో తయారు చేసుకుని పిచికారీ చేస్తున్నట్లు రైతు ఆవుల యోగిరామిరెడ్డి తెలిపారు. తాను సాగు చేసిన 2 ఎకరాల మిరప పంటకు ఇప్పటి వరకు రూ.30 వేలు మాత్రమే పెట్టుబడి పెట్టిన్లు పేర్కొన్నాడు.

రసాయనాలు వాడినప్పుడు కంటిచూపు తగ్గింది:



రసా యనాలు వినియోగించి వ్యవసాయం చేసినప్పుడు కంటిచూపు తగ్గిపోయింది. పెట్టుబడులు ఎక్కువగా అయ్యేవి. చివరకు మిగులు ఉండేది కాదు. నేడు ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడి బాగా తగ్గింది. దిగుబడి బాగా వస్తోంది. కంటి చూపు కూడా మెరుగైంది. ప్రకృతి వ్యవసాయంతో ఎంతో మేలు జరుగుతోంది.

– ఆవుల యోగిరామిరెడ్డి, రైతు

ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలి:



రైతులు ఇప్పుడిప్పుడే ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారు. అనవసరంగా యూట్యూబ్‌లో చూసి స్వయంగా ఎరువులు తయారు చేసుకుని ఫలితాలు రావడం లేదని కొందరు రైతులు నిరాశ చెందుతున్నారు. రైతులు సరైన ఫార్ములా ప్రకారం ప్రకృతి వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ప్రకృతి ఎరువులు తయారు చేసి వాడుకుంటే కచ్చితంగా ఫలితాలు వస్తాయి.

– అబ్బూరి బ్రహ్మయ్య, ప్రకృతి వ్యవసాయాధికారి

సంక్షిప్తంగా

కందిలో పంట కోత ప్రయోగాలు

పొదిలి: నగర పంచాయతీ పరిధిలోని మాదాలవారిపాలెంలో వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం పంట కోత ప్రయోగాలు చేశారు. గ్రామానికి చెందిన రైతు గోగాని నరసింహారావు పొలంలో సాగు చేసిన కందిలో ప్రయోగాలు చేసినట్లు ఏఓ జైనులాబ్దీన్ తెలిపారు. ఎకరాకు 40 కేజీల దిగుబడులు మాత్రమే వచ్చినట్లు తెలిపారు. పూత దశలో మాండూస్ తుఫాన్, వెర్రి తెగులు ఉధృతంగా రావడంతో పంట దిగుబడులు తగ్గాయని జైనులాబ్దీన్ చెప్పారు. నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరారు. వ్యవసాయ విస్తరణాధికారి అరుంధతి, బీమా కంపెనీ జిల్లా కో ఆర్డినేటర్ రమణ బలరామ్, గణాంక శాఖ ప్రతినిధి సుధాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి


డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

త్రిపురాంతకం: స్థానిక జెడ్పీ హైస్కూల్ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి హెచ్ఎం టి.రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం మరవలేనిదన్నారు. అనంతరం సరస్వతి పూజ నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

గ్రహణమొర్రి సమస్యకు ఉచితంగా చికిత్స

కురిచేడు: గ్రహణమొర్రి సమస్యతో బాధపడుతున్న వారికి ఈ నెల 7వ తేదీన ఒంగోలులో సమగ్రశిక్ష సమావేశ మందిరంలో ఉచిత నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు శుక్రవారం ఎంఈఓ వస్త్రాంనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలను హైదరాబాద్‌లోని బసవతారకం స్మైల్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో సహిత విద్యా విభాగం సమగ్రశిక్ష ఒంగోలులో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పరీక్షల్లో శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారణ చేసిన వారికి ఉచితంగా ఆపరేషన్, మందులు, వసతి కల్పిస్తారని వివరించారు. పాస్‌పోర్టు సైజు ఫొటోలు 2, ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకెళ్లాలని సూచించారు. పూర్తి వివరాలకు సురేష్ 817951 7159, 99084 24620, ఐఈఆర్టీ చెన్నకేశవులు 95738 13407 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం


ప్రారంభమైన శనగల కొనుగోలు కేంద్రం

తాళ్లూరు: ఏపీ మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో కనీస మద్దతు ధరపై శనగల కొనుగోలు కేంద్రాన్ని నాగంబొట్లపాలెం సొసైటీ ఆధ్వర్యంలో బొద్దికూరపాడులో శుక్రవారం ప్రారంభించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ తమ ఉత్పత్తులకు ఎక్కడా ఇబ్బందులు పడకుండా కనీస మద్దతు ధరకు అమ్ముకోవాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు కోరారు. నాణ్యమైన గోనె సంచ్‌లను సైతం ప్రభుత్వం అందించినట్లు చెప్పారు. కార్యదర్శి షహనాజ్ బేగం, సొసైటీ సీఈఓ శ్రీనివాసరెడ్డి, ఏఈఓ నాగరాజు, వీఏఏ అజ్మీర్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మెరుగైన సౌకర్యాలు

యర్రగొండపాలెం: జగనన్న కాలనీల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎంపీడీఓ ఎం.రామసుబ్బారాయుడు పేర్కొన్నారు. శుక్రవారం గురిజేపల్లి గ్రామంలోని జగనన్న కాలనీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహాలు మంజూరైనవారు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసుకోవాలని, నిర్మాణ సమయంలో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట డీఆర్‌డీఏ ఏరియా కో ఆర్డినేటర్ కె.లక్ష్మీరెడ్డి ఉన్నారు.

పాఠశాల అభివృద్ధి పనులు పరిశీలించిన సబ్ కలెక్టర్


వివరాలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

మార్కాపురం టౌన్: మండలంలోని గొగులదిన్నెలో జరుగుతున్న హైస్కూల్ భవన నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ సేతు మాధవన్ శుక్రవారం పరిశీలించారు. మొత్తం 24 తరగతి గదులు, కిచెన్ రూమ్, టాయిలెట్ గదులు, మీటింగ్ హాల్, ప్రహరీ నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. ఈయన వెంట ఏపీ మంత్రు నాయక్, కాంట్రాక్టర్ బీవీరెడ్డి ఉన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

ముండ్లమూరు: చిలకలేరు నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ సంపత్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని పోలవరం చిలకలేరు వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, జేసీబీని శుక్రవారం ఆయన సీజ్ చేశారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారంతో సిబ్బందితో తనిఖీ చేశారు. ఇసుకను ట్రాక్టర్‌కు నింపుతున్న జేసీబీ, ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి


మాట్లాడుతున్న డీఈఓ రమేష్

మార్కాపురం టౌన్: పదో తరగతి విద్యార్థులపై హెచ్ఎంలు, టీచర్లు ప్రత్యేక దృష్టి సారించాలని డీఈఓ పిల్లి రమేష్ సూచించారు. శుక్రవారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మార్కాపురం, యర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాల ప్రభుత్వ, ఎయిడెడ్, కేజీబీవీ, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ పాఠశాలల హెచ్ఎంలతో ఆయన సమావేశమయ్యారు. సమావేశానికి డిప్యూటీ డీఈఓ చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ రమేష్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షల్లో ఆరు పేపర్లు మాత్రమే ఉంటాయని, విద్యార్థులను పరీక్షలకు ప్రిపేర్ చేయాలని, ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తూ నిర్లక్ష్యం లేకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సత్సంబంధాలతో ఉండి వారి బంగారు భవిష్యత్తుకు పనిచేయాలన్నారు. అత్యున్నత ఫలితాల సాధనకు కృషి చేయాలని డీఈఓ రమేష్ ఆదేశించారు. సమావేశంలో ఎంఈఓ రాందాస్ నాయక్, హెచ్ఎం చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు

ముండ్లమూరు: గ్రామాల్లో వ్యాపారులు మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ సంపత్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని శంకరాపురం, పసుపుగల్లు గ్రామాల్లో శుక్రవారం ఆయన తన సిబ్బందితో కలిసి పలు షాపులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారులు నిషేధిత గుట్కాలు, పాన్‌పరాగ్‌లు, మత్తు పదార్థాలు విక్రయిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే నిర్భంయంగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


కంభం: అర్ధవీడు నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు


మార్కాపురం: ఓటు వేయాలని పట్టభద్రులను కోరుతున్న వైస్ చైర్మన్ ఇస్మాయిల్


గనివానిపాడులో ప్రచారం చేస్తున్న నాయకులు

పొదిలి: తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ అభ్యర్థి శ్యామ్‌ప్రసాదరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో పలు టీమ్‌లుగా ఏర్పడిన నాయకులు పట్టణ, రూరల్ ప్రాంతంలో గ్రాడ్యుయేట్లను కలిసి మద్దతు అభ్యర్థిస్తున్నారు. తొలి ప్రాధాన్యం ఓటును శ్యాంప్రసాద్‌రెడ్డికి వేయాలని కోరుతున్నారు. నమూనా బ్యాలెట్‌లు పంపిణీ చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్, సచివాలయాల కన్వీనర్ ఇన్‌చార్జ్‌లు జి.చెన్నారెడ్డి, పేరం సుభాష్‌రెడ్డి, డాక్టర్ యర్రంరెడ్డి వెంకటరెడ్డి, మాజీ కన్వీనర్ జి.శ్రీనివాసులు, కల్లం వెంకట సుబ్బారెడ్డి, బండి అశోక్, ఫిరోజ్ పాల్గొన్నారు.

మార్కాపురం: సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్యాంప్రసాద్‌రెడ్డికి ఈ నెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ కోరారు. శుక్రవారం పట్టణంలోని విద్యుత్ కాలనీ, అరుణోదయ కాలనీ, ఎస్సీ, బీసీ కాలనీ, బాపూజీ కాలనీల్లో గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటికి వెళ్లి శ్యాంప్రసాద్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. పట్టణంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చేసిన అభివృద్ధి పనులు చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆటోబాషా, సీఎం కాశీం, ఆటో బాబు, నాగూర్, రజాక్ పాల్గొన్నారు.

కొనకనమిట్ల: తూర్పు, రాయలసీమ పట్టభద్రుల స్థానానికి వైఎస్సార్ సీపీ నుంచి పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మద్దతు ఇచ్చి మొదటి ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండల వైఎస్సార్ సీపీ నాయకులు గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సూచనల మేరకు మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని వాగుమడుగు, గనివానిపాడు గ్రామాల్లో పట్టభద్రులను కలిసి వైఎస్సార్ సీపీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యం ఓటు వేయాలని అభ్యర్థించారు. గనివానిపాడు సర్పంచ్ పావులూరి లక్ష్మీ సాంబవెంకటేశ్వర్లు, పాతకోట శ్రీనివాసులరెడ్డి, వెంకట సుబ్బయ్య, కాశయ్య పాల్గొన్నారు.

తర్లుపాడు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల స్థానం నుంచి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తర్లుపాడులో శుక్రవారం ప్రచారం చేశారు. కరపత్రాలు అందించి మొదటి ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ ప్రకటించిన అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ కోరారు. కో ఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, ఎంపీటీసీ అంకమ్మ, సర్పంచ్ వరాలు, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కె.రామకృష్ణారెడ్డి, పార్టీ నాయకులు బ్రహ్మయ్య, ఆలీషా, వన్నెబోయిన శ్రీను, ఏబినేజర్, కృష్ణ, బిలాల్ అసన్, ఆలీ పాల్గొన్నారు.

దర్శి: ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి కోరారు. మండలంలోని దర్శి, రాజంపల్లి, కొత్తపల్లి, కొర్లమడుగు, శామంతపూడి, తూర్పు చౌటపాలెం గ్రామాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి తరఫున శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న విద్యావంతులు మంచి చెడులు గుర్తించి మంచి వ్యక్తి అయిన శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యం ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు పూర్తి సహకారం అందించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. శుక్రవారం స్థానిక జంక్షన్‌లో కల్యాణి సినిమా హాల్ ఆవరణలో మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిల గెలుపు కోసం గ్రామాల్లోని ఓటర్లను ఓట్లు అభ్యర్థించాలని కోరారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి, సంక్షేమానికి, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు భారీ స్థాయిలో వైజాగ్‌లో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి ప్రతి సచివాలయం పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సూచించారు. దీనిపై మరోసారి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుందామని తెలిపారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన

కంభం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. శుక్రవారం స్థానిక వైజంక్షన్‌లోని హోండా షోరూమ్‌పై అర్ధవీడు మండల వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులకు ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు ఎలా వెయ్యాలి, పోలింగ్ కేంద్రానికి వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున పట్టభద్రుల అభ్యర్థిగా పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పర్వంతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు పోటీ చేస్తున్నారని, వారికి తొలి ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధిక మెజారిటీతో వారు విజయం సాధించేందుకు మనవంతు కృషి చేయాలన్నారు.అర్ధవీడు ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ చెన్ను విజయ, బేస్తవారిపేట ఎంపీపీ ఓసురారెడ్డి, మాజీ ఎంపీపీ రవికుమార్ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని శుక్రవారం వైపాలెంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గత 4సంవత్సరాల నుంచి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ఆయన అడుగు జాడల్లో నడిచే శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సర్పంచ్ అరుణాబాయి తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పుల్లలచెరువులో వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ తరఫున పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ దోమకాలు వెంటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి రోశిరెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.


దర్శి: ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


వై.పాలెంలో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం


పుల్లలచెరువులో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

రైతు బజార్ త్వరలో ప్రారంభిస్తాం


సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వైవీ సుబ్బయ్య

దర్శి: దర్శిలో త్వరలో రైతుబజారు ప్రారంభిస్తామని మార్కెట్ యార్డ్ చైర్మన్ వైవీ సుబ్బయ్య అన్నారు. మార్కెట్ యార్డ్ సాధారణ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో పలు ముఖ్య తీర్మానాలు చేశారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ గురించి, రైస్‌మిల్లుల లైసెన్స్‌ల గురించి, పరిసర ప్రాంతాల ట్రేడర్స్ లైసెన్స్‌లపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే రైతు బజారుకు రూ.80 లక్షలు లెక్కన రాష్ట్రంలో మంజూరు చేసిన వాటితో పాటు దర్శిలో కూడా మంజూరు చేశారన్నారు. అందుకు స్థలం లేకపోవడంతో రైతు బజారు ఏర్పాటు ఆలస్యమైందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా పట్టణంలోనే ఆర్‌డబ్ల్యూఎస్ స్థలంలో రైతు బజారు ఏర్పాటుకు స్థలం కేటాయించారని చెప్పారు. వెంటనే ప్రతిపాదనలు పంపి ప్రారంభిస్తామన్నారు. అనంతరం పలు తీర్మానాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కేసనపల్లి నాగేశ్వరరావు, డైరెక్టర్‌లు కాకర్ల కాశయ్య, మానికొండ వెంకయ్య, దేవరకొండ శ్రీను, అంజి, భిక్షాలురెడ్డి, చెరుకూరి జగన్, షేక్ కాశింసాహెబ్, నారాయణ, బొరిగొర్ల మహాలక్ష్మి, నారాయణ, ఫణిదపు కుమారి, అల్లూరి లలితమ్మ పాల్గొన్నారు.

ఉగాది నాటికి జగనన్న కాలనీలు నిర్మించుకోవాలి

దొనకొండ: రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల కార్యక్రమంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలను లబ్ధిదారులు ఉగాది నాటికి నిర్మించుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) జీవీ నారాయణరెడ్డి సూచించారు. మండలంలోని మంగినపూడిలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొని హౌసింగ్ లబ్ధిదారులతో ముఖాముఖి అయ్యారు. గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలని హౌసింగ్ సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో ఇళ్ల లేని లబ్ధిదారులు ఉండ కూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నిరుపేదకు స్థలం, ఇల్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. గ్రామాల్లో ఇంటి పన్ను నూరు శాతం వసూలు చేసి గ్రామాల అభివృద్ధికి దోహద పడాలని, దానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నారాయణరెడ్డి కోరారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని డీపీఓ నారాయణరెడ్డి పరిశీలించారు. వారికి తయారు చేసిన భోజనాన్ని రుచి చూశారు. కొద్ది సేపు చిన్నారులతో ముచ్చటించారు. వారికి బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. మంగినపూడి వీధుల్లో డీపీఓ నారాయణరెడ్డి పారిశుధ్య పనులను పరిశీలించారు. మురుగు నీరు వద్ద దోమలు వ్యాప్తి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి మమేకమై పంచాయతీని అభివృద్ధి బాటలో తీసుకురావాలని డీపీఓ జీవీ నారాయణరెడ్డి తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ రాచగొర్ల మహేష్, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఈఓఆర్‌డీ ఎస్.డేవిడ్, కార్యదర్శులు శేషమ్మ, పి.శ్రీనివాసులు, నాగార్జున, వైఎస్సార్ సీపీ నాయకుడు రాచగొర్ల బోడయ్య, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


గోడ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న డీపీఓ జీవీ నారాయణరెడ్డి